జగిత్యాల టౌన్: సబ్‌జైలులో యోగాసనాలు వేస్తున్న జైలు సిబ్బంది, ఖైదీలు

మెట్‌పల్లి: పోలీస్‌స్టేషన్ ఆవరణలో యోగాసనాలు వేస్తున్న సీఐ నవీన్, పోలీస్ సిబ్బంది

గొల్లపల్లి: మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో యోగాసనాలు వేస్తున్న విద్యార్థులు

ఘనంగా యోగా దినోత్సవం

- జిల్లా వ్యాప్తంగా యోగాసనాలు వేసిన ప్రజాప్రతినిధులు, అధికారులు, స్వచ్ఛంద సంస్థల సభ్యులు, విద్యార్థులు

జగిత్యాల కలెక్టరేట్: జగిత్యాలలో యోగాసనాలు వేస్తున్న పోలీసు అధికారులు, సిబ్బంది

మెట్‌పల్లి/మెట్‌పల్లి రూరల్ /జగిత్యాల టౌన్/ జగిత్యాల కలెక్టరేట్/ మల్యాల/ పెగడపల్లి/ కొడిమ్యాల/ కోరుట్ల/ మేడిపల్లి/ కథలాపూర్/ ఇబ్రహీంపట్నం/ గొల్లపల్లి, జూన్ 21: యోగాతో సంపూర్ణ ఆరోగ్యం సిద్ధిస్తుందని మెట్‌పల్లి సబ్‌కోర్టు సీనియర్ సివిల్ జడ్జి ప్రసాద్ తెలిపారు. పట్టణంలోని సబ్ కోర్టు ఆవరణలో శుక్రవారం యోగా దినోత్సవం సందర్భంగా యోగాసనాలు వేశారు. యోగాతో ప్రయోజనాలను వివరించారు. పోలీస్ స్టేషన్ ఆవరణలో యోగా శిక్షకుడు రత్నాకర్ ఆధ్వర్యంలో పోలీసులకు యోగాపై అవగాహన కల్పించారు. కార్యక్రమాల్లో సీఐ నవీన్, ఎస్ఐ చిరంజీవి, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు లింబాద్రి, ప్రధాన కార్యదర్శి వేణుగోపాల్, న్యాయవాదులు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. మెట్‌పల్లి మండలంలోని పెద్దాపూర్ గురుకుల పాఠశాలతో పాటు ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులతో యోగాసనాలు వేయించారు. పెద్దాపూర్ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ విద్యాసాగర్, నాయకులు కొమ్ముల రాజ్‌పాల్‌రెడ్డి, బోగ గంగాధర్, ఇల్లెందుల శ్రీనివాస్, కొట్టాల శ్రీనివాస్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. జిల్లా కేంద్రంలోని విరూపాక్షి గార్డెన్‌లో పోలీసు శాఖ ఆధ్వర్యంలో యోగా దినోత్సశం నిర్వహించారు. పోలీసు అధికారులు, సిబ్బంది యోగాసనాలు వేశారు. ఈ సందర్భంగా డీఎస్పీ రఘుచందర్ మాట్లాడుతూ, యోగాతో మానసిక ప్రశాంతతతో పాటు సంపూర్ణ ఆరోగ్యం సిద్ధిస్తుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో డీఎస్పీలు రవీంద్ర కుమార్, రఘుచందర్, రంగారెడ్డి, డీసీఆర్‌బీ, ఎస్‌బీ, సీసీఎస్ ఇన్‌స్పెక్టర్లు శ్రీనివాస్, నాగేశ్వర్‌రావు, లక్ష్మీనారాయణ, సీఐలు వేణుగోపాల్, రామ్‌నర్సింహారెడ్డి, రవి, ఆర్ఐ జానీమియా, రామకృష్ణ, వేణు, ఎస్ఐలు, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. జగిత్యాలలోని సబ్‌జైలులో యోగా మాస్టర్ ఎన్నం రాంరెడ్డి ఆధ్వర్యంలో జైలు సిబ్బంది, ఖైదీలకు యోగాసనాలు నేర్పించారు. కార్యక్రమంలో జైలు పర్యవేక్షణాధికారి ఎస్ మొగిలేశ్, సిబ్బంది పాల్గొన్నారు. జగిత్యాల రూరల్ మండలం పొలాస ప్రాంతీయ వ్యవసాయ కళాశాలలో విద్యార్థులు యోగాసనాలు వేశారు. కార్యక్రమంలో కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ భారతి నారాయణ భట్, ఎన్ఎస్ఎస్ పీవో డాక్టర్ ప్రజ్ఞ, డాక్టర్ రత్నాకర్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు. జిల్లా కేంద్రంలోని కేజీఆర్ హైస్కూల్‌లో విద్యార్థులు యోగాసనాలు వేశారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ గంగారెడ్డి, డైరెక్టర్ గోవర్ధన్‌రెడ్డి, ప్రిన్సిపాల్ సనత్, వైస్ ప్రిన్సిపాల్ శారద, యోగా టీచర్లు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, పాల్గొన్నారు. ఆర్ఎన్‌టీనగర్‌లోని న్యూ ఎస్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన యోగా దినోత్సవంలో ప్రిన్సిపాల్ భూషణ్ చౌరసియ, డైరెక్టర్లు పన్నాల రాజిరెడ్డి, గడ్డం రామకృష్ణారెడ్డి, వెల్మ రఘుపతిరెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. మల్యాల పీహెచ్‌సీలో రోగులకు జిల్లా ఉప వైద్యాధికారి శ్రీనివాస్, మెడికల్ ఆఫీసర్ మౌనిక యోగాతో ప్రయోజనాలను వివరించారు. కార్యక్రమంలో వైద్యసిబ్బంది రమేశ్, నాగలక్ష్మి, సునంద, స్టాఫ్‌నర్సు తదితరులు పాల్గొన్నారు. పెగడపల్లి మండలంలోని అంగన్‌వాడీ కేంద్రాలు, ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయులు, విద్యార్థులు, పోలీస్ స్టేషన్‌లో ఏఎస్ఐ సత్తయ్య, సిబ్బంది యోగాసనాలు వేశారు. కొడిమ్యాల మండల పరిషత్ కార్యాలయం, పూడూర్‌లోని ఎస్ ఎస్ యోగా సెంటర్‌లో యోగా దినోత్సవం నిర్వహించారు. కార్యక్రమాల్లో యోగా మాస్టర్ భాస్కరాచార్యులు, పీడీ రాజమల్లయ్య, ప్రధానోపాధ్యాయుడు విజయేంద్ర, ఉపాధ్యాయులు, యూత్ నాయకులు పాల్గొన్నారు. కోరుట్ల పట్టణంలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో ఉపాధ్యాయులు, విద్యార్థులు యోగాసనాలు వేశారు. స్థానిక రైల్వే, కాలేజీ గ్రౌండ్ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో యోగా దినోత్సవం నిర్వహించారు. కార్యక్రమాల్లో పాఠశాలల నిర్వాహకులు, విద్యార్థులు పాల్గొన్నారు. మేడిపల్లి పీహెచ్‌సీలో డాక్టర్ ప్రవీణ్‌చంద్ర, సీహెచ్ఎన్ దేవన్న, పీహెచ్ఎన్ భారతలక్ష్మి, సూపర్‌వైజర్లు పద్మలత, పుష్పలత, దీవెన, ఫార్మసిస్ట్ గిరిధర్, ల్యాబ్ టెక్నీషియన్ విజయ, తదితరులు యోగాసనాలు వేశారు. కథలాపూర్ మోడల్ స్కూల్‌లో విద్యార్థులు 'యోగా' ఆకారంలో కూర్చొని ఆకట్టుకున్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ తాటికొండ నరేశ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. ఇబ్రహీంపట్నం మండలం డబ్బా గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు యోగాసనాలు వేశారు. కార్యక్రమంలో యోగా గురువు అల్లకట్టు సత్యనారాయణ, ప్రధానోపాధ్యాయుడు రమేశ్, ఉపాధ్యాయులు అశోక్, రాజేశ్, ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు. గొల్లపల్లి మోడల్ స్కూల్‌లో విద్యార్థులతో వ్యాయామ ఉపాధ్యాయుడు యోగాసనాలు వేయించారు. ప్రిన్సిపాల్ రాజ్‌కుమార్, వైస్ ప్రిన్సిపాల్ నగేశ్, ఉపాధ్యాయులు అరుణ్, కిరణ్, పెద్దన్న, రాజశేఖర్, సతీశ్‌కుమార్, రాజేందర్, మురళీధర్, రాజేశ్వరి, సంధ్యారాణి, సంధ్య, రమాదేవి, ఆర్ సంధ్య, వ్యాయామ ఉపాధ్యాయురాలు రజిత పాల్గొన్నారు.

సాగు నీటికి ఇబ్బందులు లేకుండా చూడాలి

- కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల
- నీటి పారుదల శాఖ అధికారులతో సమీక్ష

ఎస్ఈని సన్మానిస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల

మెట్‌పల్లి, జూన్ 21: వానకాలంలో సాగునీటికి ఇబ్బందులు లేకుండా చూడాలని కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల సూచించారు. పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో శుక్రవారం ఆయన నీటి పారుదల శాఖ అధికారులతో ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశంలో మాట్లాడారు. ఎస్సారెస్పీ చివరి ఆయకట్టు వరకు సాగు నీరు అందించాలని, గతంలో చెరువులు, కుంటలకు పడిన గండ్లను వెంటనే పూడ్చి మరమ్మతులు చేపట్టాలని సూచించారు. ఎక్కడైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తేవాలని కోరారు. అనంతరం ఉద్యోగ విరమణ చేయనున్న ఎస్ఈ శ్రీనివాస్‌ను శాలువాతో సత్కరించి, పూల మొక్క అందజేశారు. సమావేశంలో ఎస్సారెస్పీ మెట్‌పల్లి ఈఈ వెంకటేశ్వర్లు, డీఈలు అరుణ్‌కుమార్, చక్రపాణి, దేవానంద్, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలి

- అమ్మ ఆదర్శ పాఠశాలల్లో పనులు నాణ్యతతో చేపట్టాలి
- కలెక్టర్ సత్యప్రసాద్

విద్యార్థుల హాజరు పట్టికను పరిశీలిస్తున్న కలెక్టర్ సత్యప్రసాద్

జగిత్యాల టౌన్, జూన్ 21: ప్రభుత్వ పాఠశాలల్లో సర్కారు కల్పిస్తున్న సౌకర్యాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని కలెక్టర్ సత్యప్రసాద్ సూచించారు. ధరూర్ క్యాంపులోని కస్తూర్బా, పురాణిపేటలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల, హన్మాజీపేటలోని ప్రాథమిక పాఠశాల, జాబితాపూర్‌లోని జడ్పీ సెకండరీ పాఠశాల, పర్కపల్లిలోని ఎంపీపీఎస్‌ను శుక్రవారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్, పాఠశాలల్లో అమ్మ ఆదర్శ పథకం కింద మంజూరైన పనులను నాణ్యతతో, త్వరగా పూర్తి చేయాలని సూచించారు. విద్యార్థులకు యూనిఫామ్స్, పాఠ్య పుస్తకాలు పంపిణీ చేశారా? లేదా అని ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల అటెండెన్స్ గురించి ఆరా తీశారు. కార్యక్రమంలో ఆర్డీవో మధుసూదన్, డీఈవో జగన్మోహన్‌రెడ్డి, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

జగిత్యాల టౌన్: పొలాస కళాశాలలో ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న అధ్యాపకులు, విద్యార్థులు

మెట్‌పల్లి: జయశంకర్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న విశ్వబ్రాహ్మణ మనుమయ సంఘం సభ్యులు

ప్రొఫెసర్ జయశంకర్‌కు నివాళి

జగిత్యాల టౌన్/రూరల్, జూన్ 21: జగిత్యాల జడ్పీ కార్యాలయంలో శుక్రవారం ప్రొఫెసర్ జయశంకర్ వర్ధంతి నిర్వహించారు. జయశంకర్ చిత్రపటానికి జడ్పీ చైర్పర్సన్ దావ వసంత పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ప్రజల గుండెల్లో ఆయన ఎప్పుడూ నిలిచే ఉంటారన్నారు. కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్మన్ హరిచరణ్‌రావు, జడ్పీ సీఈవో రఘువరణ్, జిల్లా పరిషత్ సిబ్బంది పాల్గొన్నారు. జగిత్యాల రూరల్ మండలం పొలాస ప్రాంతీయ వ్యవసాయ కళాశాలలో జయశంకర్ చిత్రపటానికి కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ భారతి నారాయణ్ భట్ పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో బోధన, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

మెట్‌పల్లి, జూన్ 21: పట్టణంలోని విశ్వబ్రాహ్మణ మనుమయ సంఘంలో జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు చంద్రయ్య, సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

కోరుట్ల, జూన్ 21: పట్టణంలోని విశ్వబ్రాహ్మణ సంఘంలో జయశంకర్ చిత్రపటానికి నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. స్థానిక ప్రభుత్వ దవాఖానలో రోగులకు పాలు, పండ్లు పంపిణీ చేశారు. నాయకులు పొలాస శేఖర్, తాడూరి రంగయ్య, భూమాచారి, సత్యం తదితరులు పాల్గొన్నారు.

వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్ అందించాలి

- విధుల్లో నిర్లక్ష్యం చేస్తే కఠిన చర్యలు
- ఎన్‌పీడీసీఎల్ వరంగల్ సీఎండీ వరుణ్‌రెడ్డి

కథలాపూర్: విద్యుత్ సబ్‌స్టేషన్‌లో అధికారులను వివరాలు అడిగి తెలుసుకుంటున్న ట్రాన్స్‌కో సీఎండీ వరుణ్‌రెడ్డి

మెట్‌పల్లి/ కథలాపూర్, జూన్ 21 : వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్ అందించి సంస్థకు మంచి పేరు తేవాలని, విధుల్లో నిర్లక్ష్యం వహించే అధికారులు, సిబ్బందిపై కఠిన చర్యలు ఉంటాయని ఎన్‌పీడీసీఎల్ వరంగల్ సీఎండీ వరుణ్‌రెడ్డి స్పష్టం చేశారు. విద్యుత్ ప్రమాదాలు జరగకుండా పనులు చేపట్టే సమయంలో రక్షణ సామగ్రిని విధిగా ఉపయోగించాలని సూచించారు. శుక్రవారం సాయంత్రం మెట్‌పల్లి పట్టణంలోని డివిజనల్ విద్యుత్ కార్యాలయంలో జిల్లా స్థాయి విద్యుత్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పురాతన విద్యుత్ లైన్లు, సబ్‌స్టేషన్ల ఆధునీకరణ కోసం తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అంతకు ముందు విద్యుత్ వ్యవస్థ పటిష్టతకు సంబంధించి జరుగుతున్న అభివృద్ధి పనులను క్షేత్ర స్థాయిలో పర్యటించి పరిశీలించారు. మెట్‌పల్లి మండలం వేంపేట, మల్లాపూర్ మండలం వీవీరావుపేట, మెట్‌పల్లి పట్టణాల్లో జరుగుతున్న 33/11 కేవీ విద్యుత్ ఫీడర్లు, కథలాపూర్ సబ్‌స్టేషన్ ఆధునీకరణ పనులు, నిర్మాణంలో ఉన్న అంబారిపేట డబుల్ సర్క్యూట్ పనులను పరిశీలించారు. మెట్‌పల్లి డివిజన్‌లో జరుగుతున్న పనులపై సంబంధిత అధికారులు, సిబ్బందిని అభినందించారు. కథలాపూర్‌కు మంజూరైన 220/132/32 కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్ టెండర్ ప్రక్రియను వేగవంతం చేయాలని ట్రాన్స్‌కో అధికారులను ఆదేశించారు. ఆయన వెంట జిల్లా ఎస్ఈ సత్యనారాయణ, డీఈఈలు అనిల్‌కుమార్, తిరుపతి, గంగారాం, రవీందర్, ఏడీఈలు మనోహర్, ఏఈలు అంజన్‌రావు, పాల్గొన్నారు.

యువకుడి అదృశ్యం

మల్యాల, జూన్ 21: ఆత్మకూర్ మండలం కామారం గ్రామానికి చెందిన నర్మెట్ట రంజిత్ మానసిక స్థితి సరిగ్గా లేకపోవడంతో కుటుంబసభ్యులతో వచ్చి కొండగట్టు అంజన్న ఆలయ ప్రాంగణంలో ఉంటున్నారు. ఈనెల 10న ఉదయం రంజిత్ బహిర్భూమికని చెప్పి బయటకు వెళ్లి తిరిగి రాలేదు. కుటుంబసభ్యులు ఆలయ ప్రాంగణం చుట్టూ వెతికినా ఆచూకీ లభించలేదు. రంజిత్ తల్లి కవిత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ కుమారస్వామి తెలిపారు.

దరఖాస్తుల ఆహ్వానం

జగిత్యాల రూరల్, జూన్ 21: సివిల్ సర్వీసెస్ లాంగ్ టర్మ్-25 ప్రిలిమ్స్ కమ్ మెయిన్స్ కోసం ఉచిత శిక్షణకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు బీసీ అభివృద్ధి అధికారి సాయిబాబా శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని డిగ్రీ పాస్ అయిన బీసీ, ఎస్సీ, ఎస్టీ, ఈబీసీ అభ్యర్థులు వెబ్‌సైట్ www.tgbcstudysircle.cgg.gov.in ద్వారా జూలై 3 వరకు దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు. శిక్షణ తరగతులు జులై 18 నుంచి ఏప్రిల్ 18 వరకు కొనసాగుతాయని తెలిపారు. మొత్తం 150 మందికి కోచింగ్ ఇవ్వనుండగా, ఇందులో వంద మందికి జూలై 7న ఆన్‌లైన్ స్క్రీనింగ్ టెస్ట్ ద్వారా ప్రతిభావంతులను ఎంపిక చేస్తారన్నారు. మిగితా 50 మందిని ఇంతకు ముందు యూపీఎస్సీ ద్వారా నిర్వహించిన సివిల్ సర్వీసెస్ ప్రిలిమ్స్‌లో ఉత్తీర్ణులైన వారిని నేరుగా తీసుకుంటారని, వారు సంబంధిత పత్రాలతో జూలై 3లోగా టీజీబీసీ స్టడీ సర్కిల్ లక్ష్మీనగర్ కాలనీ, సైదాబాద్, హైదరాబాద్‌లో దరఖాస్తులు సమర్పించాలని పేర్కొన్నారు. ప్రవేశం పొందిన అభ్యర్థులకు లాడ్జింగ్, భోజనం, రవాణా కోసం నెలకు రూ. 5 వేలు, బుక్ ఫండ్ నిమిత్తం రూ. 5 వేలు ఒక్కసారి ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.

మహిళా రైతుల వినతి

ఇబ్రహీంపట్నం, జూన్ 21: వేములకుర్తి గ్రామానికి చెందిన మహిళా రైతులు తమకు ప్రభుత్వం ఇచ్చిన భూమిని సాగు చేసుకునేలా చూడాలని కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి జువ్వాడి నర్సింగరావుకు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, 2001లో అప్పటి ప్రభుత్వం సర్వే నంబర్ 264/2లో 38 మంది దళిత మహిళా రైతులకు ఒక్కొక్కరికీ 8 గుంటల చొప్పున భూమి పంపిణీ చేయగా, సాగు చేసుకుంటున్నట్లు తెలిపారు. ఆ భూమి అటవీశాఖ చెందినదని, సంబంధిత అధికారులు సాగు చేయనీయకుండా అడ్డుకుంటున్నారని విన్నవించారు. వారి వెంట కాంగ్రెస్ నాయకుడు లింబాద్రి ఉన్నారు.

ఎమ్మెల్యేను కలిసిన నేషనల్ హెల్త్ మిషన్ ఉద్యోగులు

జగిత్యాల రూరల్, జూన్ 21: నేషనల్ హెల్త్ మిషన్‌లో పని చేస్తున్న కాంట్రాక్ట్ ఉద్యోగులు శుక్రవారం జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్‌ను కలిశారు. తమ సమస్యలను పరిష్కరించాలని వినతి పత్రం అందజేశారు. సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానని ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ పేర్కొన్నారు.

సాయి ఆలయంలో రుద్ర చండీ హవనం

జగిత్యాల టౌన్, జూన్ 21: జిల్లా కేంద్రంలోని కృష్ణానగర్ షిరిడీ సాయిబాబా ఆలయంలో శుక్రవారం ఆలయ వార్షికోత్సవం సందర్భంగా వేద పండితుడు విషు శర్మ ఆధ్వర్యంలో రుద్ర చండీ హవనం నిర్వహించారు. కార్యక్రమంలో డాక్టర్ సతీశ్‌కుమార్, నాగుల కిషన్‌గౌడ్, మార కైలాసం, ఎలగందుల సత్యనారాయణ, గొల్లపెల్లి శ్రీనివాస్‌గౌడ్, కళాశ్రీ గుండేటి రాజు, అర్చకులు వేణు, మాధవాచార్య, తిరుపతిగౌడ్ పాల్గొన్నారు.

ప్రభుత్వ బడిని బతికించారు

సారంగాపూర్, జూన్ 21: బీర్‌పూర్ మండలం తుంగూర్ గ్రామ పంచాయతీ పరిధిలోని కొత్తవాడ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులు లేకపోవడంతో ఉపాధ్యాయులు స్వప్న, ప్రవీణ్ గ్రామంలోని యువత, విద్యార్థుల తల్లిదండ్రులను కలిసి పరిస్థితిని వివరించారు. పాఠశాలలో విద్యార్థులు లేకపోతే మూతపడే పరిస్థితి ఉంటుందన్నారు. స్పందించిన యువత తల్లిదండ్రులతో మాట్లాడి శుక్రవారం పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ, విద్యార్థులకు మెరుగైన విద్యా బోధన చేస్తామని చెప్పారు. గ్రామ యువతకు, నాయకులకు, విద్యార్థుల తల్లిదండ్రులకు, గ్రామస్తులకు ఉపాధ్యాయులు కృతజ్ఞతలు తెలిపారు.

కొండగట్టులోని రెండు మద్యం దుకాణాల్లో చోరీ

- పైకప్పు రేకులు తొలగించి దొంగతనం
- ₹35 వేల నగదు, పలు మద్యం బాటిళ్ల అపహరణ

మల్యాల, జూన్ 21: తాళాలు పగులు గొట్టకుండా ఓ దొంగ రెండు వైన్స్‌ల్లో చోరీ చేశాడు. పక్కా స్కెచ్ వేసి.. రాత్రి వేళ పై రేకులను దొంగతనానికి పాల్పడ్డాడు. మల్యాల ఎస్ఐ అబ్దుల్ రహీం వివరాల ప్రకారం.. గురువారం రాత్రి ఓ ఆగంతకుడు కొండగట్టు దిగువన ఉన్న రెండు మద్యం దుకాణాల పైకప్పు రేకుల నట్లను విప్పి లోనికి చొరబడ్డాడు. కౌంటర్లలోని నగదును ఎత్తుకెళ్లాడు. శుక్రవారం షాపు నిర్వాహకుడు దుకాణాలను తెరిచిన రెండు గంటల తర్వాత కౌంటర్‌లోని నగదు కనబడకపోవడంతో అనుమానం వచ్చి షాపును క్షుణ్ణంగా పరిశీలించాడు. రెండు షాపుల్లోనూ రేకులు పైకిలేవడాన్ని గుర్తించి, దొంగతనం జరిగిందని భావించి సీసీ పుటేజీలను పరిశీలించాడు. గురువారం రాత్రి 10:50 గంటలకు మొదట ఒక షాపులో చొరబడి నగదును, మద్యాన్ని దొంగిలించిన తర్వాత మరో దుకాణంలో 11:40 గంటలకు చొరబడి కౌంటర్‌లోని నగదును ఎత్తుకెళ్లినట్టు గుర్తించాడు. వెంటనే పోలీసులకు సమాచారం అందించగా సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు సీసీ పుటేజీలను పరిశీలించి క్లూస్ టీం ద్వారా ఆధారాలు సేకరించారు. ₹35 వేలతో పాటు పలు మద్యం బాటిళ్లు చోరీకి గురైనట్టు వైన్‌షాపుల నిర్వాహకులు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం సతీమణి మృతికి సంతాపం

జగిత్యాల రూరల్, జూన్ 21: చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం సతీమణి రూపాదేవి మరణం వారి కుటుంబానికి తీరని లోటని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ పేర్కొన్నారు. ఆమె మృతికి సంతాపం తెలిపారు. వారి కుటుంబానికి దేవుడు ధైర్యాన్ని ప్రసాదించాలని పేర్కొన్నారు.

మల్యాల, జూన్ 21: చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం సతీమణి రూపాదేవి పార్థివ దేహంపై మండల నాయకులు పలువురు పూల మాలలు ఉంచి నివాళులర్పించారు. రూపాదేవి అంత్యక్రియలకు హాజరయ్యారు. హైదరాబాద్‌కు తరలివెళ్లిన వారిలో నాయకులు దొంగ ఆనందరెడ్డి, దారం ఆదిరెడ్డి, బత్తిని శ్రీనివాస్‌గౌడ్, ఎడిపల్లి రాజిరెడ్డి, సంత ప్రకాశ్‌రెడ్డి, ఆగంతం వంశీ, చారి, సతీశ్‌రెడ్డి, నర్సింహారెడ్డి, నల్ల తిరుపతిరెడ్డి, ముత్యపు శంకర్, ప్రతాప్, నాగభూషణం, రాంలింగారెడ్డి తదితరులున్నారు.

నీట్ అవకతవకలపై ప్రధాని స్పందించాలి

కోరుట్ల, జూన్ 21: నీట్ ప్రశ్న పత్రం లీకేజీ, అవకతవకల వ్యవహారంపై ప్రధాని నరేంద్ర మోడీ స్పందించకపోవడం విచారకరమని, సుప్రీంకోర్టు జడ్జితో న్యాయ విచారణ జరిపించాలని టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి, లీగల్ సెల్ రాష్ట్ర కన్వీనర్ శేర్ నర్సారెడ్డి పేర్కొన్నారు. పట్టణంలో శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. జాతీయ స్థాయి పరీక్షలను సమర్థవంతంగా నిర్వహించడంలో కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. నీట్ ప్రశ్న పత్రం లీకేజీ కారణంగా విద్యార్థులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారని తెలిపారు. ప్రధాని మోదీ తక్షణమే స్పందించి విద్యార్థులకు న్యాయం చేయాలని కోరారు.

ఆలయ రాజగోపురం నిర్మాణ పనులు ప్రారంభం

సారంగాపూర్, జూన్ 21: పెంబట్ల-కోనాపూర్‌లోని దుబ్బ రాజేశ్వర స్వామి ఆలయ రాజగోపురం నిర్మాణ పనులను శుక్రవారం ఆలయ అధికారులు, నాయకులు ప్రారంభించారు. ఆలయం ఈశాన్య భాగంలో ప్రాకారం నిర్మాణానికి 90 గజాల స్థలాన్ని అర్చకుడు శానగొండ కైలాసం బహూకరించారు. కార్యక్రమంలో ఆలయ ఈవో కొస్న కాంతారెడ్డి, నాయకులు బొడ్డుపెల్లి రాజన్న, గురునాథం మల్లారెడ్డి, ఆకుల రాజిరెడ్డి, కోల శ్రీనివాస్, బొక్కల రమేశ్, తేలు రాజు, తోడేటి శేఖర్ గౌడ్, తోట లక్ష్మణ్, గణపతి, రాకేశ్, ప్రభాకర్, రాజు, అరవింద్, వెంకటేశ్, రవి, మల్లయ్య, గ్రామస్తులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

ఆర్డీవోకు వినతి

ఇబ్రహీంపట్నం, జూన్ 21: మండలంలోని గోదూరు గ్రామ సరిహద్దులు చూపాలని శుక్రవారం ఆర్డీవో శ్రీనివాస్‌కు గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, గ్రామ శివారులోని నరసింహస్వామి గుట్ట వద్ద ఆలయ నిర్మాణానికి గ్రామం తరపున రూ.10 లక్షలు ఎండోమెంట్‌కు కంట్రిబ్యూషన్ కట్టగా రూ.50 లక్షలు మంజూరైనట్లు తెలిపారు. మల్లాపూర్ మండలం ముత్యంపేట, గోదూరు గ్రామాల సరిహద్దులో నరసింహ స్వామి గుట్ట ఉన్నట్లు తెలిపారు. ఆలయ ఆవరణలో చదును చేయించగా, సదరు భూమి తమదని ముత్యంపేట గ్రామస్తులు అడ్డుకుంటున్నట్లు విన్నవించారు. రెండు గ్రామాల మధ్య ఉన్న సరిహద్దును పరిష్కరించాలని ఆర్డీవోను కోరారు. కార్యక్రమంలో గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ కార్యకర్తలు ధైర్యంగా ఉండాలి

కోటేశ్వర స్వామి ఆలయానికి వస్తున్న మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్

వెల్గటూర్, జూన్ 21: బీఆర్ఎస్ కార్యకర్తలు ధైర్యంగా ఉంటూ ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం చేయాలి, భవిష్యత్ మనదే అని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ పేర్కొన్నారు. వెల్గటూర్ మండలం కోటిలింగాలలోని కోటేశ్వరస్వామి ఆలయంలో శుక్రవారం ఆయన ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం మొక్కట్రావుపేటలో బీఆర్ఎస్ కార్యకర్త మ్యాకల రాజేశ్వరి నూతన గృహ ప్రవేశ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజా సమస్యలపై పోరాటం చేయాలని సూచించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సమస్యల సత్వర పరిష్కారానికి కృషి

మెట్‌పల్లి, జూన్ 21: వార్డుల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తున్నట్లు మున్సిపల్ చైర్పర్సన్ రాణవేని సుజాత పేర్కొన్నారు. శుక్రవారం మున్సిపల్ కార్యాలయంలో కౌన్సిల్ సాధారణ సమావేశం ఆమె అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్లు తమ వార్డుల్లోని సమస్యలను ప్రస్తావించారు. అనంతరం చైర్పర్సన్ మాట్లాడుతూ, ఇంటింటికీ మిషన్ భగీరథ నీరందిస్తున్నట్లు తెలిపారు. పట్టణ సమగ్ర అభివృద్ధే లక్ష్యంగా పని చేస్తున్నామన్నారు. కౌన్సిలర్లు, అధికారులు సమన్వయంతో ప్రజల నుంచి వచ్చే విజ్ఞప్తులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని ఆదేశించారు. అనంతరం సమావేశంలో ప్రవేశపెట్టిన 38 అంశాలతో కూడిన ఎజెండాను సభ్యులు చేతులెత్తి ఏకగ్రీవంగా ఆమోదం తెలిపారు. కమిషనర్ మోహన్, ఉప